పత్రికా ప్రకటన

వియంఆర్డిఏ పెరెస్పెక్టివ్ ప్లాన్ పై సమీక్ష

మెట్రోపాలిటన్ కమిషనర్ పి. కోటేశ్వర రావు

వియంఆర్డిఏ, డిసెంబర్ 19: వియంఆర్డిఏ ద్వారా చేపట్టనున్న దృక్పధ ప్రణాళిక (పెరెస్పెక్టివ్ ప్లాన్) పై ఈ నెల 21వ తేదీన ఉదయం 10.30 నుండి 12.30 వరకు అనుబంధ శాఖల (లైన్ డిపార్ట్మెంట్స్) అధికారులతోనూ, మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు ప్రజా ప్రతినిధులతోనూ సమీక్ష సంవేశం నిర్వహించనున్నట్లు వియంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు ఒక ప్రకటన లో తెలిపారు. వియంఆర్డిఏ కార్యలయం 3వ అంతస్తు లోనున్న సమావేశ మందిరం లో లీ కన్సల్టెంట్ తయారు చేసిన పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించడం జరుగుతుందని అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరై విశాఖ సమగ్రాభివృద్ధికి నిర్మాణాత్మకమైన సలహాలను, సూచనలను అందజేయాలని కోరారు.

వియంఆర్డిఏ పరిధి లో శ్రీకాకుళమ్ జిల్లా లో 11 మండలాలు, విజియనగరం జిల్లాలో 16 మండలాలు, విశాఖపట్నం జిల్లాలో 19 మండలాలకు సంబంధించిన 6501.65 చ.కి.మీ ల విస్తీర్ణం లో 1312 గ్రామాలను కవర్ చేస్తూ ఈ పెరెస్పెక్టివ్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని అన్నారు. ఈ పెరెస్పెక్టివ్ ప్లాన్ ఫర్ 2051 నందు ప్రాంతీయ వృద్ధి వ్యూహాలు, ఆర్థిక వృద్ధి వ్యూహాలు, విస్తృత జనాభా అంచనా- విస్తరణ, విస్తృత నిర్మాణ ప్రణాళిక, రవాణా వ్యూహాలు, వనరుల పరిరక్షణ, తీర ప్రాంత జోన్ నిబంధనలు, విపతుల నిర్వహణ వ్యూహాలు, కార్యాచరణ ప్రణాళికల ద్వారా భవిష్యత్తు అభివృద్ధిని చూపే తదితర అంశాలు ఉంటాయన్నారు. ఈ సమీక్ష సమావేశానికి ఉదయం అధికారులు , మధ్యాహ్నం ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

జారీ: పి. ఆర్.ఓ, వియంఆర్డిఏ